ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 08.07.2024 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో నైపుణ్య విశ్వ విద్యాలయం ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
2. నీట్ యూజి పరీక్ష మళ్ళీ నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటీషన్లపై సుప్రీంకోర్టు ఈరోజు విచారణ ప్రారంభించింది.
3. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.
4. రాష్ట్రంలో వచ్చే ఐదు రోజుల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురియవచ్చునని వాతావరణ శాఖ తెలిపింది.

**SKILL UNIVERSITY**

రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ముందే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు స్పష్టమైన ప్రతిపాదనలతో రావాలని అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు ముఖ్యమంత్రి సూచించారు. వాటిని పరిశీలించి ఇరవై నాలుగు గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. వివిధ రంగాలకు చెందిన

పారిశ్రామిక ప్రముఖులతో ముఖ్యమంత్రి ఈ రోజు గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవెలప్మెంట్ పై సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతో పాటు ప్రముఖుల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

PN

SC NEET HEARING

నీట్ యూజీ పరీక్షలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వైద్య విద్యా పరీక్షను మళ్లీ నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్ లపై సుప్రీంకోర్టు ఈరోజు విచారణ ప్రారంభించింది. పేపర్ లీకేజీ , ఓఎంఆర్ షీట్ తారుమారు వంటి మోసాలు జరిగిన నేపథ్యంలో నీట్ పరీక్షలు రద్దు చేయాలని కోరుతున్నామని పిటీషనర్ తరపున న్యాయవాదులు పత్రాలు సమర్పించారు. దీనికి సమాధానం ఇస్తూ సుప్రీంకోర్టు , చివరకు పరీక్షను రద్దు చేయడమనేది తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకునే చివరి నిర్ణయమని పేర్కొంది. ఈ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ , మళ్ళీ పరీక్ష నిర్వహణకు ఆదేశాలిచ్చేముందు, పేపర్ లీకేజీ ఏ మేరకు జరిగిందో తెలియాల్సి ఉందన్నారు. ఈ పరీక్షకు సంబంధించిన మొత్తం 38 పిటిషన్ లను ఈరోజు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి వై చంద్రచూడ్ , జస్టిస్ జేబీ పార్దివాలా , జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారిస్తోంది.

ఎస్.ఎస్.డి.

కరీంనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల ఉద్యోగులు , విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాసారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం తెలంగాణా రెసిడెన్షియల్ పాఠశాలల రోజువారీ షెడ్యూల్ ఉదయం 5 నుండి రాత్రి 9 గంటల వరకు మార్చారని, ఈ కొత్త ఉమ్మడి సమయ పట్టిక అమలుతో గురుకుల టీచర్లు , విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు . అదే విధంగా జిల్లాలోని పోలీసులకు నెలల తరబడి టీఏ , డీఏ, పీఆర్సీ బకాయిలతో పాటు సరెండర్ లీవ్ బిల్స్ చెల్లించకపోవడం వల్ల కానిస్టేబుళ్ళు మొదలు ఉన్నతాధికారుల వరకు ఆర్ధిక ఇబ్బంది పడుతున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు. తక్షణమే ఆయా బకాయిలన్నీ చెల్లించేలా తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఆ బహిరంగ లేఖలో పేర్కొన్నారు. అంతకుముందు మంత్రి రాజన్న సిరిసిల్ల జిల్లా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.

పిటిసి కరీంనగర్

KAVITHA

ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం సిబిఐ కేసులో ఎమ్.ఎల్.సి కవిత దాఖలు చేసిన బెయిల్ పిటీషన్ పై విచారణను రౌస్ ఎవెన్యూ కోర్టు వాయిదా వేసింది. ఈ కేసు విచారణ ఈ మధ్యాహ్నం ప్రారంభం కాగా, గత నెల 7న సి.బి.ఐ ఛార్జ్ షీట్ దాఖలు చేసినందున, కవితకు బెయిల్ ఇవ్వాలని ఆమె తరఫు న్యాయవాది విజ్ఞప్తి చేశారు. ఈ కేసుపై తదుపరి విచారణను శుక్రవారంకు వాయిదా వేశారు. ఆరోజు ఈ కేసులో సిబిఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ లో కవిత పాత్రపై కోర్టు సమీక్ష జరుపుతుంది.

DESK

CHAIR PERSONS

రాష్ట్ర ప్రభుత్వ 35 కార్పొరేషన్లకు ప్రభుత్వం చైర్ పర్సన్ లను నియమించింది. మార్చి 15వ తేదీన చైర్ పర్సన్లను నియమిస్తు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జారీ చేసిన ఏడు వేర్వేరు ఉత్తర్వులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి కారణంగా నిలిచిపోయాయి. దీంతో ప్రభుత్వం ఈ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ గా ఎస్.అన్వేష్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా కాసుల బాలరాజు, రాష్ట్ర సహకార నూనె విత్తన పెంపకందార్ల కార్పొరేషన్ కు జంగా రాఘువరెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ సంస్థకు చైర్ పర్సన్ గా మానల మోహన్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల చైర్ పర్సన్ గా రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర ముదిరాజ్ సహకార సంస్థ చైర్మన్ గా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర మత్స్య సహకార సొసైటీల సంస్థ చైర్ పర్సన్ గా మెట్టు సాయికుమార్ నియమితులయ్యారు.

PN

SC – LEAVE

రాష్ట్రాలు తదితర భాగస్వాములతో సంప్రదించి, మహిళా ఉద్యోగుల రుతుక్రమ సెలవుపై ఒక నమూనా విధానాన్ని రూపొందించాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఈమేరకు ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్, న్యాయమూర్తులు జె.బి.పార్థీవాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఒక ప్రజాహిత పిటీషన్ పై తీర్పు వెలువరించింది. ఇది విధానానికి సంబంధించిన సమస్య అని, కోర్టు పరిష్కరించవలసిన సమస్య కాదని స్పష్టం చేసింది. ఈ తరహా సెలవ మహిళలకు మంజూరు చేస్తే, ప్రతికూల ప్రభావం పడుతుందని, వారికి యజమానులు ఉద్యోగాలివ్వడం మానివేయవచ్చునని పేర్కొంది. అయితే ఈ తరహా సెలవుపై రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా స్వతంత్ర నిర్ణయం తీసుకుంటే దానికి తమ ఆదేశం వర్తించదని ధర్మాసనం స్పష్టం చేసింది.

NSD

CM-YSR

అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , YS రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. హైదరాబాద్ కాంగ్రెసు పార్టీ కార్యాలయం - గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి రేవంత్ రెడ్డి నివాళి అర్పిం చి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలకు రాజశేఖర్ రెడ్డే స్ఫూర్తని వెల్లడించారు. వై.ఎస్.ఆర్ పరిపాలన దేశంలో సంక్షేమ పాలనకు స్ఫూర్తిదాయకమని అన్నారు. పేదల గుండెలపై ఆయన చెరగని ముద్ర వేశారని అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిని చేయడం వై.ఎస్.ఆర్ లక్ష్యంగా వుందని చెప్పారు. వై.ఎస్.ఆర్ చేపట్టిన పాదయాత్రే రాహుల్ గాంధి నిర్వహించిన భారత్ జోడో యాత్రకు స్ఫూర్తినిచ్చిందన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి వై.ఎస్.ఆర్ ఫొటో ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , పలువురు మంత్రులు, కాంగ్రెసు పార్టీ ప్రముఖులు వై.ఎస్.ఆర్ కు పుష్పాంజలి ఘటించారు.

MIDDAY

MAOIST

సి.పి.ఎమ్ అనుబంధ సంస్థ సికాస వ్యవస్థాపక సభ్యుడు రమాకాంత్ ను ఈ ఉదయం జమ్మికుంటలోని ఆయన నివాసం నుంచి పోలీసులు అరెస్టు చేశారు. సి.పి.ఐ.ఎమ్.ఎల్ - పీపుల్స్ వార్ వర్గం కేంద్ర కమిటీ సభ్యుడైన రమాకాంత్ ను మహ్మద్ హుస్సేన్ రియాజ్, సుధాకర్ అని కూడా పిలుస్తారు. 30 ఏళ్ల నుంచి ఆయన తీవ్రవాద సంస్థలో పని చేస్తున్నారు. అంతకుముందు రమాకాంత్ ను అరెస్టు చేసి, ఝార్ఖండ్ జైల్లో పెట్టారు. పదేళ్ల క్రితం బెయిల్ పై వచ్చిన ఆయన జమ్మికుంటలో సాధారణ జీవితం గడుపుతున్నారు. ఆయన అరెస్టుకు కారణమేమిటో ఇంకా తెలియరాలేదు.

PTC/KMN

WEATHER

రాష్ట్రంలో వచ్చే ఐదు రోజుల్లో  ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురియవచ్చునని వాతావరణ శాఖ తెలిపింది. అదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ తదితర అనేక జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురియవచ్చు. తెలంగాణాలో నైరుతి రుతుపవనాలు సాధారణంగా వున్నాయి. రాష్ట్రంలో గత 24 గంటల్లో అనేకచోట్ల వర్షాలు కురిశాయి.

PN

CUSTODY

హైదరాబాద్ లోని సైఫాబాద్ లో పాఠశాల విద్య కమిషనర్, డైరెక్టర్ కార్యాలయం వద్ద డి.ఎస్.సి ఉద్యోగ ఆశావహులు పెద్ద సంఖ్యలో నిరసనకు దిగడంతో వారిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ నిరసన ప్రదర్శనకు ఇచ్చిన పిలుపు మేరకు వందలాది మంది డి.ఎస్.సి ఆశావహులు, విద్యార్థి సంఘాల సభ్యులు పాఠశాల విద్యా కార్యాలయం వద్దకు చేరుకుని, డి.ఎస్.సి భర్తీని మరో మూడు నెలల పాటు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. నిరసనకు దిగిన వారిని పోలీసులు అరెస్టు చేసి, గోషామహల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

PN

ఆదిలాబాద్

గిరిజనుల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు.    ఈరోజు  ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను ఆమె స్వీకరించారు. పింఛన్ , రెండుపడక గదుల ఇండ్లు , స్వయం ఉపాధి పథకాల మంజూరు   ,    వ్యవసాయ,    రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు

పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పీవో సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

పిటిసి అదిలాబాద్

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 8th JULY, 2024**
**SDP: HR** **PAGE NO: 01**

**CM-YSR:** Chief Minister Revanth Reddy paid rich tributes to former Chief Minister late Y S Rajasekhara Reddy on the occasion of his 75th birth anniversary celebrations held at Gandhi Bhavan in Nampally in Hyderabad. Speaking on the occasion, the Chief Minister said that Dr. Y S Rajasekhara Reddy is the inspiration behind the six guarantees of the Congress party. He highlighted that YSR's rule symbolizes welfare in the country and his legacy is strongly imprinted in the hearts of the poor. Revanth Reddy stated that YSR's aim was to make Congress leader Rahul Gandhi Prime Minister of the country. He said YSR's padayatra was inspiration for Rahul Gandhi's Bharat Jodo Yatra, which played a crucial role in Congress coming to power in Telangana. On the occasion, Reddy also inaugurated a photo exhibition of YSR. Deputy Chief Minister Bhatti Vikramarka, Minister Sridhar Babu, AICC In-charge Deepa Das Munshi, former Rajya Sabha MP K V P Ramachandra Rao, MLAs, MLCs, and party leaders were present. MIDDAY 13

**WEATHER:** A thunderstorm accompanied by lightning and gusty wind is likely to occur at isolated places in all the state districts during the next five days. Heavy rain is likely to occur at isolated places in Adilabad, Nizamabad, Jagtial, Rajanna Sirsilla, Mulugu, Bhadradri Kothagudem, Suryapet, Medak, Kamareddy, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet districts of Telangana during the next 24 hours. The Meteorological Centre said in its daily weather report today that the same situation is likely to prevail in Adilabad, KomaramBheem Asifabad, Mancherial, Nirmal, Mulugu, Bhadradri Kothagudem, Sangareddy, and Kamareddy districts of the State tomorrow. The southwest monsoon has been normal over Telangana. Rain occurred at many places in Telangana during the last 24 hours, the report added. PN 11

**BANDI:** Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar today urged Chief Minister Revanth Reddy to ensure proper amenities to the staff working in Telangana social welfare residential and Gurukul educational institutions. In a letter addressed to Chief Minister, Bandi Sanjay said the teaching staff and other employees were facing problems because of the new work timings.